# MANAGE opens the Second Career door for Ex-Servicemen in Agriculture through Jai Jawan Kisan Program in Telangana




DECCAN NEWS SERVICE
HYDERABAD

Approximately 60,000 service personnel are retiring from defence services every year at a very young age. They are well trained, disciplined, motivated, active and have potential to take up second career. Many efforts are underway in the resettlement of retired personnel. In order to harness this potential and to create remunerative and sustainable employment opportunities for retired personnel, National Institute of Agricultural Extension Management (MANAGE), an autonomous organization under Ministry of Agriculture and Farmers Welfare, GoI has launched an innovative program,'Jai Jawan Kisan' (Soldiers for Agriculture) with funding support from National Bank for Agriculture and Rural Development (NABARD), Telangana. It is a 15 days residential training program to provide requisite skill set for Ex-Servicemen to venture into agri related activities. The program will be conducted from 4 - 18th September, 2023 at MANAGE, Rajendranagar, Hyderabad. There is no course fee. Food and accommodation will be arranged free of cost. After the training program, MANAGE will provide technical backstopping, mentoring and necessary handholding for a period of six months to facilitate the trained candidates to establish the selected ventures. This programme is open for Ex-Servicemen hailing from Telangana state.The Ex-Servicemen from Army, Navy and Airforce; retired personnel from paramilitary forces such as BSF, ITBP, CISF, CRPF etc., of Telangana state with minimum 10th standard are eligible for the program. MANAGE will select the interested and eligible 50 candidates for the program. The last date for submission of application is 15th July 2023. The application form and other details are available on MANAGE website https: //www.manage.gov.in/misc/jaijawan.pdf The interested candidates may contact Dr. N. Balasubramani, Director (CSA & CCA) at ccamanageonline@gmail.com (Mobile No: 9052028777) for further details

# మాజీ సైనికుల కోసం 'జై జవాన్ కిసాన్'

సాక్షి, హైదరాబాద్/ఏజీవర్సిటీ: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) తెలంగాణలోని మాజీ సైనిక ఉద్యోగుల కోసం 'జై జవాన్ కిసాన్' కార్యక్రమాన్ని చేపట్టింది. రక్షణ సేవల నుంచి చిన్న వయస్సులో పదవీ విరమణ పొందే సిబ్బందికి పునరావాసం కల్పించేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. రిటైర్డ్ సిబ్బందికి వేతనంతో కూడిన స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడానికి నాబార్డు సహకారంతో మేనేజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మాజీ సైనికులకు వ్యవసాయ సంబంధిత నైపుణ్యాన్ని అందించేందుకు 15 రోజుల రెసిడెన్షియల్ శిక్షణ ప్రారంభించనుంది. సెప్టెంబర్ 4 నుంచి 18వ తేదీ వరకు రాజేంద్రనగర్‌లోని మేనేజ్‌లో నిర్వహించే ఈ కోర్సుకు ఎలాంటి ఫీజు లేదు. ఉచిత భోజనం, వసతి ఉంటాయి. శిక్షణ అనంతరం సంబంధిత రంగాల్లో అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తారు. దీనికి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లోని మాజీ సైనికులు, రాష్ట్రంలోని బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, సీఆర్‌పీఎఫ్ మొదలైన పారామిలిటరీ దళాల నుంచి పదవీ విరమణ పొందిన సిబ్బంది అర్హులు. అర్హతగల 50 మంది అభ్యర్థులను మేనేజ్ ఎంపిక చేస్తుంది.

దరఖాస్తు సమర్పణకు జూలై 15 చివరి తేదీ. వివరాలకోసం 9052028777 నంబర్ సంప్రదించాలని లేదా సంస్థ వెబ్‌సైట్‌లో చూడాలని మేనేజ్ ఒక ప్రకటనలో తెలిపింది.




# మేనేజ్‌లో జై జవాన్ జై కిసాన్

**రాజేంద్రనగర్, జూన్ 26(ఆంధ్రజ్యోతి):** విశ్రాంత సైనికులకు రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)లో 15 రోజుల పాటు వ్యవసాయంలో మెలకువలు నేర్పించి వారి ఉపాధికి బాటలు వేస్తోందని మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఆర్మీ, నేవీ, ఏయిర్ ఫోర్స్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన వారికి ఈ అవకాశాన్ని ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. జై జవాన్ జై కిసాన్ కార్యక్రమం ద్వారా వ్యవసాయంలో మాజీ సైనికుల కోసం మేనేజ్ ఈ కోర్సును ప్రవేశపెడుతోందన్నారు. 50మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న విశ్రాంత సైనికులు 2023 జూలై 15వ తేదీలోపు మేనేజ్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కోర్సు సెప్టెంబర్ 4వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వారు మేనేజ్ సీఎస్‌ఏ. సీసీఏ డైరెక్టర్ ఎన్.బాలసుబ్రమణి సెల్90520 28777ను సంప్రదించాలన్నారు. మేనేజ్ వైబ్‌సైట్ https://www.manage.gov.in/misc/jaijawan.pdfలో సంప్రదించాలన్నారు.